నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 9
మే 2026

హుస్నాబాద్‌లో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషకాహార పంపిణీ

హుస్నాబాద్ మే 8 (నినాదం);- హుస్నాబాద్ పట్టణంలోని ఆరవ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాశన వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎండాకాలం దృష్ట్యా గర్భిణీలు, బాలింతలు మరియు మూడు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, నెల రోజులకు సరిపడా బియ్యం, పప్పు, నూనె, పాలు, గుడ్లను టీహెచ్‌ఆర్ (ఏఎన్) రూపంలో నేరుగా ఇంటింటికీ అందజేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ బత్తుల స్వరూప, ఆశా కార్యకర్త గడిపే రజిత, అంగన్‌వాడీ టీచర్ సునీత, ఆయా లక్ష్మితో పాటు పలువురు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో వేసవి శిబిరం ప్రారంభం

చింతపల్లి, మే 8 (నినాదం) మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు వేసవి శిబిరం (సమ్మర్ క్యాంప్) నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అమ్‌తుల్ జమాల్ అస్రా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ వేసవి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. శిబిరంలో భాగంగా విద్యార్థులకు సంగీతం, క్రీడలు, డ్రాయింగ్, నృత్య కళల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ శిబిరంలో చేరవచ్చని ఆమె తెలిపారు.ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

సూపర్వైజర్లకు మెటీరియల్ అందజేసిన ఎమ్మార్వో

చింతపల్లి, మే 8 (నినాదం) జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి ప్రారంభం కానున్న మొదటి విడత గృహ గణనకు సంబంధించిన మెటీరియల్‌ను తాసిల్దార్ పందల విజయలక్ష్మి శుక్రవారం తమ కార్యాలయంలో సూపర్వైజర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ గోవర్ధన్ ,గృహ గణన సూపర్వైజర్లు అన్వర్, జగ్రామ్, సుధీర్, రమేష్, రామకృష్ణ, సుందర్, శ్రీధర్ రావు, వేణు, తస్లీమ్, దైవ కుమార్, మంజుశ్రీ లు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి మోదీ నగర్ పర్యటన ఉర్దూ పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్, మే - 8(నినాదం) :
ప్రధానమంత్రి మోదీ ఈ నెల 10న రాష్ట్ర పర్యటన సందర్భంగా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, సి. రామచందర్ రెడ్డి లతో కలిసి హైదరాబాద్ పర్యటన ఒక ఉర్దూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పర్యటనలో తొలిసారిగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రూ. 7,823 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షకు హాజరై పతిభను చాటాలి

-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మే 8 (నినాదం):
విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షిం చారు. ఈ నెల (నేటి నుండి) 9,10,11 తేదీలలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జేఎన్‌టీయూ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈఏపీసెట్ (ఇంజనీరింగ్ , అగ్రికల్చర్ ఉ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ -ఎపసెట్) ఇంజనీ రింగ్ ప్రవేశ పరీక్షలకు హాజరుకా నున్న విద్యార్థినీ, విద్యార్థులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే ఎంఎల్ఆర్ ఐటీ వ్యవస్థాపక కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి విజయాన్ని సాధించాలని కోరుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.

స్వీయ గణనకు 10 వరకు మాత్రమే అవకాశం

- జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోండి.

-కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ మే 8(నినాదం) : 2027 జనగణన లో భాగంగా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10 వరకు మాత్రమే అవకాశం ఉందని, అందువల్ల జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.
శుక్రవారం స్వీయ జనగణన పై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం శుక్రవారం ముఖ్య ప్రణాళిక అధికారి, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన "జనగణన నడకను" జిల్లా కలెక్టర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు ఎన్ జి కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు.
అనంతరం క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జనగణంలో భాగంగా ముందుగా స్వీయ గణన ,గృహాల లెక్కింపు , జనగణన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నెల 26 నుండి ప్రారంభమైన స్వీయ గణన ఈనెల 10 తో ముగుస్తుందని, జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొనాలని వారి వివరాలన్నింటిని ఇవ్వాలని కోరారు. ఇంటిలో నుండే స్వీయ గణన చేసుకోవచ్చని, 16 భాషల్లోగణన చేసుకునేందుకు అవకాశం ఉందని,మొబైల్ లోనే స్వీయ గణన చేసుకోవచ్చని,ఇది చాలా సులభమని తెలిపారు. ఈ నెల 11 నుండి ఎన్యుమరేటర్లు ఇల్లిల్లు తిరిగి హౌస్ లిస్టింగ్ చేస్తారని చెప్పారు. దేశ ప్రణాళిక, భవిష్యత్తు అభివృద్ధి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు జనగణన ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం పట్టణంలోని పెద్ద బండ వద్ద స్వీయ గణన పై ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో కి పాల్గొని స్వీయ గణన సందర్భంగా అద్దె ఇంట్లో ఉన్న అక్కడి నుండే వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జన గణ మన సందర్భంగా సరైన సమాచారం ఇవ్వాలని, ఇది భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు .జనగణన జనాభా లెక్కలకు తప్ప ఇతర దేనికి ఉపయోగించడం జరగదని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇంట్లో ఉన్న వారందరి వివరాలను తెలియజేయాలని, కుటుంబానికి ఒక ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని ,దీని ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు జనగణన జాప్యం లేకుండా త్వరత్వరగా చేసుకునేందుకు వీలవుతుందన్నారు .జిల్లాలో 20 లక్షల మంది జనాభా ఉండగా, 5,50,000 ఇండ్లు ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు 12000 కుటుంబాలు స్వీయగణన చేసుకోవడం జరిగిందని ,తక్కిన వారందరూ కూడా స్వీయ గణనలో భాగస్వాములు కావాలని పునరుద్ఘాటించారు.
ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అఫ్రోజ్ అలీ, సెన్సెస్ జాయింట్ డైరెక్టర్ రఘు, సిపిఓ శ్రీనివాస్ నాయక్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, జిల్లా క్రీడలు యువజన సర్వీసుల అధికారి అక్బర్ అలీ, తహసీల్దార్ పరశురాం, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ నూతన గృహాన్ని ప్రారంభించిన సర్పంచ్ లపంగి నరసింహ

మునుగోడు, మే 8 (నినాదం):
మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన, అయితగోని నరసింహ జంగమ్మ ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించిన సర్పంచ్ లపంగి నరసింహ ఈ కార్యక్రమానికి నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెనమనేని రవీందర్ రావు , మాజీ ఎంపీపీ పాముల యాదయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు కారింగు నరసింహ , మాధగోని మధు పగిల్లా వంశీ రాగుల రాములు తదితరులు పాల్గొని గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు అందుతాయన్నారు.

వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

చింతపల్లి, మే 8 (నినాదం) వరి ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు ప్రకాష్ విమర్శించారు. శుక్రవారం గ్రామ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సరైన కొనుగోలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అప్పులు తెచ్చి పంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని, తరుగు పేరిట ప్రభుత్వం 2 కేజీలు, మిల్లర్లు మరో 3 కేజీలు కట్ చేయడం అన్యాయమన్నారు. పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, గింజ కూడా కొనడం లేదని విమర్శించారు. గన్ని బ్యాగుల సరఫరాలో కూడా ప్రభుత్వం విఫలమైందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్ర నష్టపోతున్నారని, పాలన చేతకాకపోతే ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా సకాలంలో కొనుగోలు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అభివృద్ధికి జనగణన "పునాది"

-మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్

చేవెళ్ల మే 08 (నినాదం):-
ప్రతి ఒక్కరూ జనగణలో పాల్గొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు.. జనగణన -2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం నుంచి శంకర్ పల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటి సారి మనమంతా జనాభా లెక్కలకు ఎక్కబోతున్నామని తెలిపారు. దేశ జనాభా లెక్కలు ప్రారంభం కావడంతో ప్రతి ఒక్కరు జనాభా లెక్కలను పక్కాగా తెలపాలని సూచించారు. మన అభివృద్ధితో పాటు మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే జనాభా వివరాలను తెలపాలని సూచించారు. పాఠశాలలు ఆసుపత్రులు, ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. జనాభా లెక్కలు తెలపడం వల్ల రేషన్ కార్డులకు, తదితర పథకాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రతి ఒక్కరు తప్పక సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కమిషనర్ యాదగిరి గారు, కౌన్సిలర్లు మధ్వల శ్రీనివాస్, అత్తెల్లి మనీషా అనంతరెడ్డి, కరికే మీనాక్షి సతీష్, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మహిళా సంఘాల నాయకురాలు, మున్సిపాలిటీ ఆఫీసర్స్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర మంత్రి

పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

హుస్నాబాద్ మే 8 (నినాదం);-
హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డు ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ డైరెక్టర్ గట్టు సాయి కృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 11 వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. గత పదేళ్లలో హుస్నాబాద్ అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో జిల్లాలోనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. గత ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు కొండ రజిత, బూరుగు లత, సాపుల మంజుల, కేశవేణి రమేష్, బత్తుల స్వరూప,కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ, శ్రీ రేణుక ఎల్లమ్మ డైరెక్టర్ గట్టు సాయి కృష్ణ , పూదరి శ్రీధర్, గట్టు శ్రీనివాస్, పూదరి సత్యం, గడిపే రాజేశ్వరి, పూదరి సత్యం, జక్కుని సాగర్, బైరి రవి, కంసాని శంకర్, కంసాని రాజు, కంసాని ఈశ్వర్, కంసాని శశి, పూదరి పృధ్వి, పూదరి రితిక్ కుమార్, పూదరి శివదక్షిత్, గట్టు రామకృష్ణ, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఇంటర్వ్యూ

మిర్యాలగూడ మే 8(నినాదం):మిర్యాలగూడ పట్టణంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులలో అర్హత కలిగిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవన్ లో బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమ ముఖ్యఅతిథి మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు బ్యాంకర్స్ అర్హత అనుభవాన్ని బట్టి లోన్లు మంజూరు చేస్తారన్నారు. నిరుద్యోగులు అవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు . కార్యక్రమంలో 157 మంది లబ్ధిదారులు, కౌన్సిలర్లు అవుట శీను, మర్రి అంజిబాబు, పెద్ది శ్రీనివాస్ గౌడ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పుట్టపాక శ్రీనివాస్, ప్రసున్న జన్నపాల సునీత, కిరణ్ కుమార్ మెప్మా టిఎంసి పి.బక్కయ్య సిఓలు ఎం.శ్రీనివాస్ వెంకటేశ్వర్లు సతీష్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి:పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్

ఆమనగల్లు, మే 08(నినాదం):ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని పిసిసి సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్‌అన్నారు. కడ్తాల్ మండలం న్యామతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఈదమ్మ మాంధాత విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పిసిసి సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ప్రభుత్వం ఇస్తుందని గారి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సింగల్ విండో డైరక్టర్ చేగురి వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యా నాయక్, బోదసు జంగయ్య, వెంకటేష్, మహేష్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

కమలాపూర్ మే 8 (నినాదం) రాష్ట్రరవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలనుమండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో కమలాపూర్ మండలశాఖ సీనియర్ నాయకులు, మండల సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలుఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చచేశారు.అనంతరం స్థానికఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వ్యవసాయ మార్కెట్ లో కమిటీచైర్మన్ డైరెక్టర్ లు జన్మ దిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ తౌటం రూన్సీ రవిందర్ ,వైస్ చైర్మన్ దేశిని ఐలయ్యకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమార్ స్వామి, జిల్లాడిసిసి ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్ , సర్పంచ్ లు వాసాలశ్రీనివాస్,రమనాగరాజు, అశోక్ , మాజీ ఎంపీటీసీ రామచందర్ , అంకుష్,ఉపసర్పంచ్ లు పుల్ల శ్రీనివాస్ ,భరత్, మార్క అరవింద్, బండి కుమారస్వామి,నాయకులు చీరాల రోహిత్ , నాయకులు, నరసింహారెడ్డి, పరశురాములు, పోడేటిభిక్షపతి, వార్డు సభ్యులు మౌటం రమేష్, గంధపురి అనిల్ ,జన్నుభిక్షపతి,డైరెక్టర్ మిల్కూరి శ్రీనివాస్ ,పుల్ల శోభన్ ,పల్లె సంతోష్ ,సురేష్ పెరిక, రమేష్ ,జిల్లా పెళ్లి రవీందర్ , ఆకునూరి సాంబయ్య , ఎల్కటిఅనిల్ , చిలువేరు సంపత్ , ఎనగాల సారంగపాణి , బండి రాజేష్ ,లాలయ్య , మాట్లకళ్యాణ్ ,వెంగల విజయ్, పిల్లి సారయ్య, మౌటం రమేష్ , అంకర్ అశోక్, వైనాలసాంబయ్య,ఇనగాల తిరుపతి ఇనగాల రవీందర్ ,ఇనగల రాజు, నేనుగు కార్తీక్ ,మాస్‌ప్రవీణ్ , పోరండ్ల అశోక్, కొండపాక మనీష్ , గాలిబు నవీన్ గంధసిరి నరేష్ ,గంధసిరి రవి, గంధసిరి వీరన్న, గంధసిరి రాజేష్ గంధసిరి సమ్మయ్య, మౌటంనంబయ్య, కొండ శ్రీకాంత్ , మౌటం బన్నీ, వెంగళ సహదేవ్ ,రమేష్ మౌటం బత్తులనాగరాజు, మార్కా అరవింద్ , మండ యాలాలు, పంజాల రాజు, మేకల అనిల్ మెరుపువిజయ్ మాట్ల మహేశ్వర్ శివ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.